క్లుప్తంగా

వైఎస్సార్ జయంతి వేడుకలు



కేక్ కట్ చేస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలం దొండపాడులో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, నాయకులు కోటిరెడ్డి, పుల్లారెడ్డి, బాల్‌రెడ్డి, కార్తీక్, వెంకయ్య, జి.యర్రారెడ్డి, వి.హనిమిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎం.రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డబ్బా కొట్లను తొలగించొద్దు

కోదాడ : మున్సిపాలిటీ కార్యాలయం పక్కన ఉన్న మండప స్థలంలో డబ్బా కొట్లను ఏర్పాటు చేసుకొని 50 సంవత్సరాలుగా వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్నామని, అక్కడ నుంచి డబ్బా కొట్లను తొలగించవద్దని కోరుతూ పలువురు డబ్బా కొట్ల యజమానులు మంగళవారం కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డబ్బా కొట్లను తొలగిస్తే తాము ఉపాధి కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నయీం, మల్లారెడ్డి, నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

గొడుగు అందజేత



గొడుగు అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

గరిడేపల్లి : మండల కేంద్రంలో చెప్పులు కుడుతూ జీవనం సాగిస్తున్న మీసాల నాగయ్యకు ఎండ నుంచి రక్షణకు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి మంగళవారం గొడుగు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, చిత్రం విశ్వనాథం, సుధాకర్‌రెడ్డి, నాగరాజు, చిక్కుళ్ల శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థికి అభినందన



రుధిరాంజలిని సన్మానిస్తున్న ఎంఈఓ చత్రునాయక్

మఠంపల్లి : ఇంటర్‌లో ప్రవేశానికి నిర్వహించిన సోషల్ వెల్ఫేర్, ఎంజేపీ బీసీ వెల్ఫేర్, టీఎస్ఆర్‌జేసీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి అర్హత సాధించిన స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని, మండల కేంద్రానికి చెందిన రేస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పోతబత్తిని శ్రీనివాస్, అరుణ దంపతుల కుమార్తె రుధిరాంజలిని మంగళవారం ఎంఈఓ చత్రునాయక్ మఠంపల్లి ఎంఆర్‌సీలో శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుధిరాంజలి హన్మకొండ జిల్లా హసన్‌పర్తిలోని తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో బైపీసీ గ్రూపులో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆర్.దామోదర్, ఉపాధ్యాయులు మీరావలి, గోవిందు, బోస్, జ్యోతి, విద్యార్థిని తల్లిదండ్రులు ఉన్నారు.

అక్రమాలకు పాల్పడిన రేషన్ డీలర్లను సస్పెండ్ చేయాలి

నేరేడుచర్ల : రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన డీలర్లను సస్పెండ్ చేయడంతో పాటు వారికి రేషన్ డీలర్ షిప్‌ను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ మంగళవారం సూర్యాపేట కలెక్టర్ కార్యాలయంలో నేరేడుచర్ల మండలం మేడారం గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన మేడారం, బక్కయ్యగూడెం, పెంచికల్‌దిన్నె గ్రామాల డీలర్లను సస్పెండ్ చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు కలెక్టర్‌ను కోరారు.

స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి

గరిడేపల్లి : రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సూచించిన సిఫార్సులను అమలు చేయాలని రైతు సంఘం జిల్లా నాయకుడు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం గరిడేపల్లి తహసీల్దార్‌కు రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం 14 పంటలకు మద్దతు ధర నామమాత్రంగా పెంచిందని, ఇప్పుడున్న పెట్టుబడులకు ఏ మాత్రం గిట్టుబాటు కాదని, వరి ధాన్యం క్వింటా రూ. 3 వేలు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యవర్గ సభ్యుడు కడియాల అప్పయ్య, రైతు సంఘం నాయకులు మెండే లింగయ్య, గోధుమల శ్రీనివాసాచారి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా నిర్మాణ పనులు



గణపవరం శివారులో శివరి దశలో బ్రిడ్జి నిర్మాణ పనులు



మునగాల - గణపవరం మధ్య కొనసాగుతున్న డబుల్ రోడ్డు పనులు

- రూ.10 కోట్లతో తిమ్మారెడ్డిగూడెం-మునగాల డబుల్ రోడ్డు
- గణపవరం శివారులో రూ.8 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం
- నెరవేరిన పది గ్రామాల ప్రజల కోరిక

మునగాల : మండలంలోని గణపవరం బ్రిడ్జి నుంచి మునగాల కేంద్రం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం, గణపవరం శివారులో బ్రిడ్జి నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మండల కేంద్రం నుంచి గణపవరం, కొక్కిరేణి గ్రామాల మీదుగా గరిడేపల్లి మండలం వెలిదండ, కీతవారిగూడెం వరకు గల 18 కి.మీ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చేందుకు గతంలో ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. కానీ నిధులు సరిపోవన్న కారణంతో తిమ్మారెడ్డిగూడెం నుంచి మండల కేంద్రం వరకు సుమారు 4.8 కి.మీ రోడ్డు పనులు చేపట్టలేదు. దీంతో గత ఏడాదిగా ఈ దారి అస్తవ్యస్తంగా మారి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అంతేకాకుండా గణపవరం శివారులో ఈ రోడ్డుపై గల కాజ్‌వే వద్ద ప్రతియేటా వరదల ఉధృతి కారణంగా వారం రోజుల పాటు రాకపోకలకు ఇబ్బంది కలిగేది. ఈ నేపథ్యంలో కాజ్‌వేపై భారీ బ్రిడ్జి నిర్మించేందుకు ప్రభుత్వం రూ.8 కోట్లు మంజూరు చేసింది. బ్రిడ్జి పనులు ముగింపు దశకు చేరుకున్నాయి. రెండు మండలాల మధ్య అసంపూర్తిగా ఉన్న 4.8 కి.మీ రోడ్డుకు ప్రభుత్వం రూ.పదికోట్లు మంజూరు చేయగా గత నెల క్రితం జిల్లాకు చెందిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. దీంతో రోడ్డు పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ నిర్మాణ పనులను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా రోడ్డుకు ఇరువైపులా చెట్లను తొలగించి మట్టిపోసి చదును చేస్తున్నారు. బ్రిడ్జి, డబుల్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తయితే రెండు మండలాల మధ్య రాకపోకలకు మార్గం సుగమవ్వడమే కాక, 65వ నంబర్ జాతీయ రహదారి, కోదాడ -జడ్చర్ల రహదారికి లింక్ రోడ్డుగా మారనున్నది. సుమారు పది గ్రామాల ప్రజల కోరిక తీరనున్నది.

బ్రిడ్జి నిర్మాణం పూర్తికావొచ్చింది



గణపవరం శివారులో గల బ్రిడ్జి నిర్మాణం మరో పక్షం రోజుల్లో పూర్తికానుంది. అదేవిధంగా మండల కేంద్రం నుంచి సుమారు 4.8 కి.మీ డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ఈ సంవత్సరం ఆఖరు కల్ల పూర్తికావచ్చు. ప్రస్తుతం బ్రిడ్జి, రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

– ఆర్.సత్యనారాయణ, ఆర్అండ్‌బీ ఏఈ, మునగాల

బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషిచేయాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో పార్లమెంటరీ ప్రభారి చాడ శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన పార్లమెంటరీ ఎన్నికల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బడుగు, బలహీన వర్గాలకు చేరవేయాలన్నారు. మహిళా సంక్షేమానికి ప్రవేశపెట్టిన పథకాలను వారికి వివరించాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ ప్రభంజనం సృష్టిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలతారెడ్డి, నియోజకవర్గ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులపై కేంద్రానిది సవతి తల్లి ప్రేమ

హుజూర్‌నగర్ : కేంద్ర ప్రభుత్వం కార్మికులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను విమర్శించారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. సీఐటీయూ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కార్మికుల కోర్కెల దినోత్సవం నిర్వహించాలని, కార్మికుల సమస్యలపై తహసీల్దార్‌లకు వినతి పత్రాలు ఇవ్వాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సీతయ్య, సత్యం, రవన్న, లక్ష్మీనర్సయ్య, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై నేడు ఓపెన్ ఫోరం

పాలకవీడు : మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో జరిగిన ఉపాధి హామీ పనులపై బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ లక్ష్మి మంగళవారం విలేకరులకు తెలిపారు. సంవత్సర కాలంలో ఉపాధి హామీ పథకం కింద చేసిన 1275 పనులకు గాను రూ.5.77 కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. గత పదిహేను రోజులుగా గ్రామాల్లో జిల్లా రీసోర్స్ పర్సన్స్ బృందం ఉపాధి పనులపై తనిఖీలు నిర్వహించి నివేదికలు తయారు చేసినట్లు తెలిపారు. తుది నివేదికను ప్రజా వేదికలో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, కూలీలు ఓపెన్ ఫోరానికి హాజరు కావాలని కోరారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం



నేరేడుచర్ల : బదిలీపై వెళ్తున్న వారిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



కోదాడరూరల్ : చిమిర్యాలలో సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

కోదాడరూరల్ : కోదాడ మండలంలోని చిమిర్యాల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బాలెబోయిన వీరయ్య మేళ్లచెరువు మండలం రామాపురంనకు, సీహెచ్.పద్మావతి కోదాడ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలోని పాఠశాలకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో వారిని తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

నేరేడుచర్ల జెడ్పీహెచ్ఎస్‌లో..

నేరేడుచర్ల : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చాలా కాలంగా పనిచేస్తూ పదోన్నతి పొంది బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్తున్న ఉపాధ్యాయులు వై.నరసకుమారి, పద్మావతి, ప్రభాకర్‌రెడ్డి, కళ్యాణి, శ్రవంతి, భవాని, కృష్ణప్రసాద్, రవి, కల్పనలను ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. పాఠశాలకు నూతనంగా వస్తున్న ఉపాధ్యాయులు వీరబాబు, జానకిరాములు, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, భానుమతి, అరుణ్, రామ్మూర్తి, బాలు, బీకోజి, నాగమణి, జానయ్యలను ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం.సైదులు, ఆర్.శౌరీ, రషీద్‌ఖాన్, వెంకటేశ్వర్‌రావు, నరిసింహారావు, మాధవి, అన్నపూర్ణ, లాలాసాహెబ్, విజయలక్ష్మి, సరస్వతి, వెంకటేశ్వర్లు ఉన్నారు.

చట్టాలపై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న సివిల్ జడ్జి శ్యామ్‌కుమార్

నడిగూడెం : చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని కోదాడ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి జె.శ్యామ్‌కుమార్ అన్నారు. మంగళవారం నడిగూడెం మండల పరిధిలోని బృందావనపురంలో నిర్వహించిన చట్టాలపై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా రైతులకు వ్యవసాయ చట్టాలు, వ్యవసాయ భూములు న్యాయపరంగా ఎలా కాపాడుకోవాలో వివరించారు. నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హేమామాలిని, ఎస్ఐ జి.అజయ్‌కుమార్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, న్యాయవాది కొండా భీమయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

12న రైతులకు అవగాహన సదస్సు

నేరేడుచర్ల : మండలంలోని పెంచికల్‌దిన్నె గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈనెల 12వ తేదీన ‘వ్యవసాయ చట్టాలు- రైతుల సంక్షేమ పథకాలు’ అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల లీగల్ అథారిటీ చైర్మన్ సుంకరి క్రాంతికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు సినియర్ సివిల్ జడ్జి, జూనియర్ సివిల్ జడ్జి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యులు, హుజూర్‌నగర్ న్యాయవాదులు, సీఐ, ఎస్ఐలు హాజరవుతున్నారని తెలిపారు. రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గ్రామాభివృద్ధికి కృషిచేస్తా

చిలుకూరు : మండలంలోని బేతవోలు గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని డిప్యూటీ తహసీల్దార్, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి కరుణశ్రీ అన్నారు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయ రికార్డులను తనిఖీ చేసి మాట్లాడారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో ప్రాధాన్యత ప్రకారం అభివృద్ధి పనులు చేస్తామని తెలిపారు. గ్రామంలో ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రామకృష్ణ, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మికురాలి భర్తపై ఫిర్యాదు

మేళ్లచెరువు : మండల కేంద్రంలో పారిశుద్ధ్య కార్మికులపై పెత్తనం చెలాయిస్తూ కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న కార్మికురాలు జానీబేగం భర్త హసన్‌పై చర్యలు తీసుకోవాలని మంగళవారం కొందరు కార్మికులు జిల్లా కలెక్టర్, డివిజన్, మండల పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేశారు. రెండు సంవత్సరాలుగా కార్మికురాలు జానీబేగానికి బదులుగా ఆమె భర్త హసన్ విధులకు హాజరవుతూ రికార్డుల్లో మాత్రం జానీబేగం సంతకం చేస్తున్నాడని, తోటి కార్మికులను వేధింపులకు గురిచేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు. గ్రామ పంచాయతీ కార్మికులు కనకయ్య, సుధాకర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం



నేరేడుచర్లలో వేడుకల్లో పాల్గొన్న ఏబీవీపీ కార్యకర్తలు, విద్యార్థులు

నేరేడుచర్ల : ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని (జాతీయ విద్యార్థి దినోత్సవం) నేరేడుచర్ల మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఏబీవీపీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థులంతా దేశ, ధర్మ రక్షణకు పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



తాడువాయిలో ఇంటింటి సర్వే చేస్తున్న డాక్టర్ వైష్ణవి

మునగాల : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని రేపాల పీహెచ్‌సీ వైద్యాధికారి డా.శ్రీశైలం, తాడువాయి పల్లె దవాఖానా వైద్యాధికారి డా.వైష్ణవి అన్నారు. మంగళవారం మండలంలోని తాడువాయిలో సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. దగ్గు, జలుబు ఉన్న వారిని గుర్తించి మాత్రలు పంపిణీ చేశారు. అనంతరం మురుగు కాలువల్లో దోమల నివారణ మందు చల్లారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ ఎస్.శారద, ఏఎన్ఎం సంగెపు సుచరిత, ఆశా వర్కర్లు కలమ్మ, షఫీరున్నీషా, మయూరి, హుస్సేనమ్మ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సీత్లా భవానీ వేడుకలు



మఠంపల్లి : చెన్నాయిపాలెంలో వేడుకల్లో పాల్గొన్న గిరిజనులు



నడిగూడెం : ఎకలాస్‌ఖాన్‌పేట తండాలో పూజలు చేస్తున్న భక్తులు

మునగాల : మండలంలోని ఈదులవాగు తండాలో సీత్లా భవానీ పండుగను గిరిజనులు మంగళవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పంటలు బాగా పండాలని, అంటు రోగాలు ప్రబలకుండా చూడాలని దేవతలకు పూజలు చేశారు. గిరిజన మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలతో నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పూజారి లోక్యా, గ్రామపెద్దలు శివాజీ, లక్ష్మణ్, రాజు, వెంకన్న, బాలకోటి, సీతారాములు, సైదులు పాల్గొన్నారు.

సీతానగరంలో....

మండలంలోని సీతానగరం గ్రామ పరిధిలోని తండాలో మంగళవారం గిరిజనులు సీత్లాభవానీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామ శివారులో సీత్లాభవానీకి ప్రత్యేక పూజలు చేశారు.

శ్రీనివాసనగర్‌లో..

మండలంలోని శ్రీనివాసనగర్ తండాలో సీత్లాభవానీ వేడుకలను మంగళవారం జరుపుకున్నారు.

మఠంపల్లి : మండలంలోని చెన్నాయిపాలెం, కాల్వపల్లితండా, దొనబండతండా, మంచ్యాతండాలతో పాటు పలు తండాల్లో సీత్లా భవానీ పండుగను మంగళవారం గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలు బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా ఆలయాల వద్దకు చేరుకుని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. మేకపోతులు, గొర్రె పోతులను అమ్మవార్లకు బలిచ్చి రక్తపు దారలపై పాడి పశువులు, జీవాలను దాటించారు. చెన్నాయిపాలెంలో వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మాజీ జెడ్పీటీసీ నీలామంజీనాయక్, రవీందర్ నాయక్, నాగార్జున్, గోవర్ధన్‌నాయక్, పున్నానాయక్, మాజీ సర్పంచ్‌లు సుజాతా సక్రునాయక్, విజయాబాలానాయక్, మాజీ ఎంపీటీసీలు లక్ష్మీభరత్‌నాయక్, వీణానాయక్, భూరోనాయక్, అరుణాదేశ్‌పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండలంలోని ఎకలాస్‌ఖాన్‌పేట తండాలో మంగళవారం సీత్లా పండుగను గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. వర్షాలు సకాలంలో కురవాలని, పంటలు బాగా పండాలని గిరిజన ఆరాధ్య దైవమైన అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రు, లక్ష్మణ్, వెంకన్న, ఠాగూర్, ప్రతాప్, నారయణ, వీరన్న, శివ, సైదులు, నాగరాజు, శ్రీను, రాములునాయక్ పాల్గొన్నారు.

చిలుకూరు : మండలంలోని దూదియాతండాలో గిరిజనులు సీత్లా పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీత్లాభవానీకి ప్రత్యేక పూజలు చేశారు. తాజా మాజీ సర్పంచ్ నందలాల్, మాజీ ఎంపీటీసీ కృష్ణ చైతన్య, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

గిరిజన సంప్రదాయాలను కాపాడుకోవాలి

కోదాడరూరల్ : గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గిరిజన వసతి గృహ సంక్షేమ అధికారి వంగపల్లి పద్మ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని బాలాజీనగర్‌లో గల ప్రభుత్వ గిరిజన హాస్టల్‌లో విద్యార్థులతో కలిసి సీత్లా భవానీ పండుగను వైభవంగా జరుపుకున్నారు.

గరిడేపల్లి : మండలంలోని కట్టకొమ్ముతండాలో సీత్లా పండుగను గిరిజనులు మంగళవారం గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పశువులకు, పోతరాజుకు పూజలు చేశారు. కార్యక్రమంలో బాణోతు అంజయ్య, వెంకన్న, పాండు, వెంకన్న, జయరాం, రవి, రాజమ్మ, ఉష, పద్మ, భద్రమ్మ, లక్ష్మి, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీనగర్‌లో సీత్లా భవానీ పండుగను మంగళవారం గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పశువులను అలంకరించి పూజలు చేశారు. సీత్లాభవానీకి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కులపెద్దలు బాణోతు హనుమానాయక్, అమర్‌సింగ్, ధరావత్ కైలాస్వామినాయక్, ధీరవత్ వెంకన్న ఉన్నారు.



మునగాల : సీతానగరంలో నృత్యం చేస్తున్న గిరిజన మహిళలు

గరిడేపల్లి : మండలంలోని గారకుంటతండాలో సీత్లా పండుగను గిరిజనులు మంగళవారం వైభవంగా జరుపుకున్నారు. ముందుగా బొడ్రాయికి జలాభిషేకం చేసి అనంతరం సీత్లా అమ్మవారికి పూజలు చేశారు. లక్ష్మానాయక్, మీసాల సైదా, షాంపునాయక్, రమేష్‌నాయక్, సందీప్‌నాయక్, సుధాకర్, వెంకటేష్, రాజు, భిక్షపతి, దశరథ, జయరాం, జలంధర్, సుక్కోరామస్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

మేళ్లచెరువు : మండలంలోని హేమ్లాతండాలో మంగళవారం సీత్లా పండుగను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు తమ ఆరాధ్య దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. మాజీ సర్పంచ్ భూక్యా రాజమ్మ జయరాంనాయక్, మహిళలు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : పట్టణ పరిధిలోని బాలాజీనగర్‌లో సీత్లా భవానీ పండుగను మంగళవారం గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పశువులను అలంకరించి పూజలు చేశారు. సీత్లాభవానీకి నైవేద్యం సమర్పించారు. కులపెద్దలు బాణోతు హనుమానాయక్, అమర్‌సింగ్, ధరావత్ కైలాస్వామినాయక్, ధీరవత్ వెంకన్న ఉన్నారు.



చిలుకూరు : దూదియతండాలో..



గరిడేపల్లి : కట్టకొమ్ముతండాలో..



కోదాడరూరల్ : బాలాజీనగర్‌లో



మేళ్లచెరువు : హేమ్లాతండాలో..



హుజూర్‌నగర్ : గాంధీనగర్‌లో..



మునగాల : శ్రీనివాసనగర్ తండాలో..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని జాన్‌పహాడ్ రోడ్డు విస్తరణలో భాగంగా నేరేడుచర్ల టౌన్- 1 ఫీడర్ చానల్ పరిధిలోని రాఘవేంద్ర మిల్ పక్కన ట్రాన్స్‌ఫార్మర్ మారస్తున్నందున బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ ఏఈ పందిరి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి అధికారులకు సహకరించాలని కోరారు.

చికిత్స పొందుతున్న వ్యక్తికి ఆర్థికసాయం



దిలీప్‌కుమార్ తల్లికి ఆర్థికసాయం అందజేస్తున్న క్రైస్తవ సంఘం ప్రతినిధులు

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన మాదాసు నాగయ్య, భాగ్యమ్మ దంపతుల పెద్ద కుమారుడు దిలీప్‌కుమార్ రెండు కిడ్నీలు చెడిపోయి ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో ‘పేద కుటుంబానికి పెద్ద కష్టం’ అనే శీర్షికన సోమవారం సాక్షి దినపత్రికలో వచ్చిన కథనానికి పలువురు దాతలు స్పందించి సహకారం అందిస్తున్నారు. సోమవారం రూ.1.25 లక్షలు బాధితుడు దిలీప్‌కుమార్ తల్లి భాగ్యమ్మకు అందగా, మంగళవారం మరో రూ.45వేల ఆర్థికసాయం అందినట్లు ఆమె తెలిపారు. గ్రామానికి చెందిన పెనుయేలు సంఘ సభ్యులు జె.భాగ్యమ్మ, కుమ్మరి వెంకన్న, కుమ్మరి మైసమ్మ, సరోజిని, పెద్ద బుజ్జి(రోజా), ఇ.ఉదయ్, ఎల్.సతానియేలు తదితరులు ఆర్థికసాయం అందించినట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఏనుగుల నాగేశ్వరరావు రూ.20వేల నగదు అందజేసినట్లు తెలిపారు. తమ కుమారుడి ప్రాణాలు కాపాడేందుకు ఇంకా దాతలు ముందుకు రావాలని భాగ్యమ్మ వేడుకుంటుంది.

పెన్షన్ పెంచేవరకు రాజీలేని పోరాటం

మునగాల : వికలాంగులకు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ పెంచేవరకు రేవంత్ రెడ్డి సర్కార్‌పై రాజీలేని పోరాటం చేస్తామని భారత వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ తెలిపారు. మంగళవారం మండలంలోని కలకోవలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెన్షన్ పెంపు సాధనకు ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నుంచే త్వరలో తమ కొట్లాటను ప్రారంభించబోతున్నామని, ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు, పోలీసు నిర్బంధాలు చేసిన భయపడకుండా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈనెల 21, 22, 23 తేదీల్లో వరంగల్ జిల్లాలో జరగబోయే రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఉద్యమ కార్యాచరణను ప్రకటించనున్నట్లు తెలిపారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లు ఈదయ్య బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు గోగుల శేఖర్ రెడ్డి, మునగాల మండల శాఖ అధ్యక్షుడు గోపిరెడ్డి మదన్‌మోహన్‌రెడ్డి, సంఘం జిల్లా యువజన విభాగం నాయకులు గుంటి శివకుమార్, ఆరూరి బాబు, వెంకన్న పాల్గొన్నారు.